మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడటమే...
భగత్ సింగ్‌కు నిజమైన నివాళి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాటం చేయడమే భగత్‌సింగ్, సుఖదేవ్, రాజగురుల నిజమైన నివాళి అని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్ చెప్పారు. గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యాలయంలో భగత్‌సింగ్, సుఖదేవ్, రాజగురు 92వ వర్ధంతిని ఆ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సాగర్ మాట్లాడుతూ కార్పొరేట్ కంపెనీలు, మతోన్మాద శక్తుల మైత్రి బంధంతో కేంద్ర ప్రభుత్వం పాలిస్తున్నదని చెప్పారు. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్‌దేవ్‌లు ప్రాణత్యాగం చేసింది ఇలాంటి దేశ నిర్మాణం కోసం కాదన్నారు. వారి ఆశలు, ఆశయాలు, ఆలోచనలు దోపిడీ లేని సమాజ నిర్మాణం కోసం, ఆ కర్తవ్యం మిగిలే ఉందని అన్నారు. భగత్ సింగ్ వారసులుగా మనం అందుకు పూనుకోవాలని పిలుపు నిచ్చారు. లక్ష్య సాధనకు తనను తాను దహించుకొని వెలుగు పంచడానికి కొవ్వొత్తిలా కరిగే కార్యకర్తలం కావాలని అన్నారు. ఉద్యమాలను, పోరాటాలను ఎలాంటి ప్రతికూల పరిస్థితుల్లో అయినా భుజాలపై మోయగల పునాది రాళ్లం కావాలని అన్నారు.

24 నుంచి ఎస్‌ఎస్‌సి హాల్ టికెట్లు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

వచ్చే నెలలో నిర్వహించనున్న ఎస్‌ఎస్‌సి, ఓపెన్ ఎస్‌ఎస్‌సి, ఒకేషనల్ ఎస్‌ఎస్‌సి పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లను బోర్డు వెబ్‌సైట్లో ఉంచినట్లు పాఠశాల విద్య సంచాలకులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు తమ హాల్ టికెట్లను 24వ తేదీ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని సూచించారు. డౌన్‌లోడ్ చేసుకున్న హాల్ టికెట్‌పై ప్రధానోపాధ్యాయుని సంతకం లేకపోయినప్పటికీ పరీక్షకు అనుమతించబడుతారని స్పష్టం చేశారు.

మహారాజశ్రీ గౌ॥ అదనపు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు.. నరసరావుపేట.
O.S NO. 56/2021
Between:-
నూతలపాటి సుజానమ్మ
... వాది.
V/S
1) నూతలపాటి బాలరాజు,
2) నూతలపాటి స్లీవరాజు
... ప్రతివాదులు.
ఇందలి వాది, ప్రతివాదులపై సదరు దావా దాఖలు చేయగా 1వ ప్రతివాదికి నోటీసులు పంపిననూ సర్వ్ కానందున, గౌ" కోర్టు వారు ఈ పేపర్ ప్రకటన ద్వారా 1వ ప్రతి వాదికి నోటీస్ ఆర్డర్ వేసి యున్నారు. కావున ది. 17-04-2023 న ఇందలి 1వ ప్రతివాది పై కోర్టు వారి ఎదుట ఉదయం 10:30 గం.ని లకు స్వయంగా కానీ లాయరు గారి ద్వారా కానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల 1వ ప్రతి వాది పరోక్షమున కేసు తీర్మానించబడును.
వాయిదా. ది. 17-04-2023.
1వ ప్రతివాది చిరునామా.
నూతలపాటి బాలరాజు (53 సం)
S/o జోజయ్య లేట్, వ్యాపారం,
రోమన్ క్యాథలిక్, No: 3,
D.NO. 18-4-781/3/B. రాజన్న బౌలి,
అలియబాద్, రంగారెడ్డి (జిల్లా), తెలంగాణ.
ఇట్లు.
యం. ఆరోగ్యం చౌదరి,
కె.వి సుబ్రహ్మణ్యం,
న్యాయవాదులు,
రామిరెడ్డిపేట, నరసరావుపేట,
పల్నాడు జిల్లా. A.P
Cell No. 9866505755.

IN THE COURT OF THE HON'BLE XVII SENIOR CIVIL JUDGE CITY CIVIL COURTS AT :: HYDERABAD
IA. No. 56 of 2023
IN
Original Suit No.245 of 2014
Between:
Smt. C.Pushpa Yadav.
... Petitioner/Plaintiff
AND
Sri M. Sanjeeva Reddy and others.
... Respondents/Defendants
To,
Smt. Surekha Reddy, W/o Sriram Reddy & D/o Late M. Narender Reddy, aged about 37 yrs, Occ: Housewife, R/o. H.No.12-2-425, Priya Colony, Gudimalkapur, Hyderabad- 500 028.
(Respondent/Proposed Defendant No.23)
WHEREAS, the Suit in O.S.No.245 of 2014 has instituted by the above named Plaintiff for perpetual injunction before the aforementioned Hon'ble Court. The I.A.No.56 of 2023 was instituted to bring you as the legal heir of Late Sri M.Narender Reddy, the Defendant No.10. Though the Hon'ble Court sent notices many a times in such legal heirs application, you have failed to appear before the Hon'ble Court in the said Original Suit. Then, the Hon'ble Court directed substitute service of summons by way of paper publication. Hence, this publication in lieu of substitute service of summons.
Therefore, your arrayed as Respondent/ Proposed Defendant No.23, are hereby required to appear in I.A. No 56 of 2023 in O.S.No.245 of 2014 before the Hon'ble XVII Additional Senior Civil Judge, City Civil Courts, Hyderabad, either in person or through authorised Advocate, on 31th day of March 2023, at 10.30 a.m., as otherwise the said Suit would be adjudicated in accordance with law in your absence.
(By Order of the Hon'ble XVII Additional Senior Civil Judge, City Civil Courts, Hyderabad)
Sd/-
For **M/s. B.SHASHIDHAR,**
Advocates.
COUNSEL FOR THE PETITIONER/PLAINTIF.

ఎకరానికి రూ.పది వేలు

- పంట సాగు చేసిన రైతులకే సాయం
- కౌలు రైతులనూ ఆదుకుంటాం
- సాయం కింద వెంటనే రూ.228 కోట్లు విడుదల చేస్తాం
- గతంలో కేంద్రానికి నివేదిక ఇచ్చినా పైసా ఇవ్వలే..
- ముఖ్యమంత్రి కెసిఆర్
- కరీంనగర్, వరంగల్, ఖమ్మం ఉమ్మడి జిల్లాల్లో పంటల పరిశీలన
- రైతుల పరిస్థితిని వివరించిన సిపిఎం, సిపిఐ రాష్ట్ర కార్యదర్శులు

పంటలను పరిశీలిస్తున్న సిఎం కెసిఆర్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

అకాల వర్షానికి నష్టపోయిన రైతులకు ఎకరానికి పదివేల రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించి ఆదుకుంటామని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రకటించారు. కౌలు రైతులూ నష్టపోయారని, వారినీ ఆదుకుంటామని చెప్పారు. కరీంనగర్, వరంగల్, ఖమ్మం ఉమ్మడి జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో వడగండ్ల వానకు నష్టపోయిన పంటలను గురువారం సిఎం పరిశీలించారు. రైతులతో మాట్లాడారు. ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.ఖమ్మం జిల్లా బోనకల్ మండల పరిధిలో అకాల వర్షం వల్ల దెబ్బతిన్న మొక్కజొన్న పంటలను రావినూతల, గార్లపాడు, రామాపురం గ్రామాల్లో సిఎం కెసిఆర్ సిపిఎం, సిపిఐ రాష్ట్ర కార్యదర్శులు తమ్మినేని వీరభద్రం, కూనంనేని సాంబశివరావు, జిల్లా పరిషత్ చైర్మెన్ లింగాల కమల్ రాజుతో కలిసి పరిశీలించారు. రైతులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం రావినూతలలోని హెలీప్యాడ్ వద్ద కెసిఆర్ విలేకరుల సమావేశం నిర్వహించారు.

మధిర నియోజకవర్గంలో మొక్కజొన్నతోపాటు ఇతర పంటలు బాగా దెబ్బతిన్నాయని బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులతోపాటు సిపిఎం, సిపిఐ రాష్ట్ర కార్యదర్శులు తమ్మినేని వీరభద్రం, కూనంనేని సాంబశివరావు తనకు తెలిపారని అన్నారు. పొలం యజమానికి కాకుండా పంట సాగు చేసిన రైతుకే నష్టపరిహారం ప్రభుత్వం చెల్లిస్తుందని, ఇందుకు అవసరమైన ప్రత్యేక ఆదేశాలను కలెక్టర్ విపి గౌతమ్‌కు ఇస్తున్నట్టు తెలిపారు. తాము వ్యవసాయ రంగాన్ని అద్భుతమైన పరిశ్రమగా రూపొందిస్తామని స్పష్టం చేశారు. గతంలో పంట నష్టంపై కేంద్రానికి నివేదిక పంపించామని, కానీ బిజెపి ప్రభుత్వం ఒక్క పైసా కూడా ఇవ్వలేదని విమర్శించారు. అందువల్ల ప్రస్తుతం పంట నష్టంపై కేంద్ర ప్రభుత్వానికి ఎటువంటి నివేదిక ఇవ్వదలుచుకోలేదని తెలిపారు. రాష్ట్ర రైతులను తమ ప్రభుత్వమే ఆదుకుంటుందన్నారు. పంట నష్టంపై కేంద్రానికి నివేదిక పంపిస్తే ఎవరు వస్తారో.. ఎప్పుడొస్తారో.. ఏమంటారో తెలియదన్నారు. అటువంటప్పుడు కేంద్ర ప్రభుత్వానికి నివేదిక పంపించాల్సిన అవసరం లేదని చెప్పారు. అకాల వర్షాల వల్ల రాష్ట్ర వ్యాప్తంగా మొక్కజొన్న 10,9,446 ఎకరాలు, 72,709 ఎకరాలలో వరి, 8,865 ఎకరాలలో మామిడి, 17,238 ఎకరాలలో ఇతర పంటలు దెబ్బతిన్నాయని తెలిపారు. పెద్ద ఎత్తున అన్నదాతలు పెట్టుబడి పెట్టి వ్యవసాయం చేశారని, వారిని తమ ప్రభుత్వం ఆదుకొని తీరుతుందని స్పష్టం చేశారు. వెంటనే ఇందుకు అవసరమైన రూ.228 కోట్ల రూపాయలను విడుదల చేస్తున్నట్టు తెలిపారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు కోట్లాది రూపాయలతో పెట్టుబడి పెట్టి ప్రాజెక్టుల నిర్మించామన్నారు. వ్యవసాయ రంగం ఇప్పుడిప్పుడే కుదుటపడుతుందన్నారు. రైతులను అప్పుల భారం నుంచి బయటపడే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.

వ్యవసాయ రంగంలో జిఎస్‌డిపి ద్వారా మూడు లక్షల 50 వేల తలసరి ఆదాయం వచ్చిందన్నారు. ఇంత ప్రాధాన్యత కలిగిన వ్యవసాయ రంగాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్వీర్యం కానివ్వమని, ఈ రంగానికి పెద్దపీట వేస్తామని తెలిపారు. దేశవ్యాప్తంగా మిగతా రాష్ట్రాల్లో కలిసి 50 లక్షల ఎకరాల్లో వరి సాగు చేయలేదని, ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే 56 లక్షల ఎకరాల్లో వరి సాగు చేసినట్టు చెప్పారు. ఇన్సూరెన్స్ ద్వారా రైతులకు ఎటువంటి ఉపయోగం లేదని, ఆ సంస్థలకే ఉపయోగం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం పద్ధతి చూస్తుంటే 'చెవిటోడి ముందు శంకువు ఊదినట్టుగా' ఉందన్నారు. బీజేపీ ప్రభుత్వం దుర్మార్గంగా, దౌర్భాగ్యంగా పరిపాలన చేస్తోందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం గతంలో మొక్కజొన్నకు రూ.3,300, వరికి రూ.5,400, మామిడికి రూ.7,200 ప్రకటించిందని, ఇవి ఎవరి ముక్కులో పెడతారని ఎద్దేవా చేశారు. కొంతమంది నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారని పంటలకు నష్టపరిహారం ప్రపంచంలో ఏ ప్రభుత్వం చెల్లించలేదని, నష్టపోయిన పంటలకు సహాయ పునరావాస సౌకర్యం కింద మాత్రమే చెల్లించడం జరుగుతుందన్నారు.ఖమ్మం జిల్లాలో అత్యధికంగా కౌలు రైతులు ఉన్నారని, వారి పరిస్థితి గురించి వామపక్ష పార్టీల రాష్ట్ర కార్యదర్శులు తనకు వివరించారని అన్నారు. వారికి ఎట్టి పరిస్థితుల్లోనూ అన్యాయం జరగనివ్వనని, నేరుగా వారికే సహాయం చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎవరూ నిరుత్సాహానికి గురికావద్దని, ఇది రైతు ప్రభుత్వమని రైతులకు ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు.

వరంగల్, పెద్దవంగరలో సిఎం పర్యటన

వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం దుగ్గొండి మండలం అడవిరంగాపురంలో సిఎం పర్యటించారు. ఈ గ్రామంలో పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. బాధిత రైతులతో ఆయన రెండు ప్రాంతాల్లో ముచ్చటించారు. అనంతరం హెలిప్యాడ్ సమీపంలో ఏర్పాటు చేసిన పంట నష్టాల తాలూకు ఫొటో ఎగ్జిబిషన్‌ను సందర్శించారు. నష్టపోయిన పంటల వివరాలతోపాటు, దెబ్బతిన్న ఉత్పత్తులను అధికారులు ఈ ప్రదర్శనలో ఏర్పాటు చేశారు. పంట నష్టానికి ఇంతకు ముందు ఎకరాకు రూ.మూడు వేలే ఇచ్చేదని, ఈ నష్టం చూశాక రూ.పది వేలు ఇవ్వాలని అధికారులను ఆదేశించినట్టు తెలిపారు. ఈ ప్రకటన హైదరాబాద్ నుండే చేయొచ్చు కానీ స్వయంగా పంట నష్టాన్ని చూసి రైతులను ఓదార్చాలనుకున్నానన్నారు. రైతులతో మాట్లాడాలనుకుని ఇక్కడికి వచ్చానన్నారు. మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలం రెడ్డికుంటతండా, పోచారం, వడ్డేకొత్తపల్లి, బొమ్మకల్ గ్రామాల్లో వడగండ్ల వర్షాలతో దెబ్బతిన్న పంటలను సిఎం స్వయంగా చూసి రైతులను ఓదార్చారు.

లక్ష్మీపూర్‌లో రైతులతో మాటామంతి

కరీంనగర్ జిల్లా రామడుగు మండలం లక్ష్మీపూర్‌కు హెలికాప్టర్ ద్వారా సాయంత్రం నాలుగు గంటలకు చేరుకున్న ముఖ్యమంత్రి కెసిఆర్ అక్కడే స్థానిక రైతులతో మాట్లాడారు. వడగళ్లకు నేలరాలిన మామిడి తోటను పరిశీలించారు. నష్టపోయిన రైతులను పలకరించారు. రైతులతో పాటు.. కౌలు రైతులనూ ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం విలేకరుల సమావేశంలో సిఎం మాట్లాడారు. దేశంలో ఇన్సూరెన్స్ కంపెనీలకు లాభం కలిగించే బీమాలే ఉన్నాయి తప్ప... రైతులకు అండగా నిలిచే బీమా సంస్థలు లేవన్నారు. అందుకుతగ్గట్టు కేంద్ర ప్రభుత్వ పాలసీలూ లేవన్నారు. దేశంలో కొత్తగా వ్యవసాయ పాలసీ రావాలన్న సిఎం.. ఇప్పుడు దేశంలో ఒక డ్రామా నడుస్తోందన్నారు. కేంద్రానికి చెప్పినా దున్నపోతుకు చెప్పినా ఒకటే రకంగా ఉందన్నారు. ఇప్పుడున్న కేంద్ర ప్రభుత్వం మరీ దుర్మార్గంగా ఉందని, వాళ్ళకు రాజకీయాలు తప్ప ప్రజలు, రైతులు అవసరం లేదన్నారు. నష్టపోయిన పంటల్లో మొక్కజొన్న ఎక్కువగా ఉందని అన్నారు. వీటితో పాటు వరి, మామిడి, ఇతర పంటలు కూడా భారీగా దెబ్బతిన్నాయని.. బీభత్సమైన వర్షాలతో పంటలు అనేక చోట్ల తుడిచిపెట్టుకుపోయాయన్నారు.

సిఎం పర్యటనలో మంత్రులు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, పువ్వాడ అజయ్ కుమార్, ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి, ఒఎస్‌డి స్మితా సబర్వాల్, ఆయా జిల్లాల కలెక్టర్లు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్, కమ్యూనల్ ఇజాలు ప్రమాదకరం

- సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు బి వెంకట్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కార్పొరేట్, కమ్యూనలిజాల (మతతత్వం)తో ముందుకెళ్తున్న బిజెపి తీరు వల్ల దేశానికే పెను ప్రమాదం పొంచి ఉందని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి వెంకట్ హెచ్చరించారు. పరిపాలనలో మతం ప్రమేయం ఏంటి? అసలు ప్రభుత్వానికి, మతానికి సంబంధం ఏంటి? అని ఆయన ప్రశ్నించారు. కులం, మతం పేరుతో ప్రజల్ని చీల్చడం అభివృద్ధి ఎలా అవుతుంది? అని నిలదీశారు. మతపాలనతో ముందుకెళ్లిన పాకిస్తాన్, ఆఫ్ఘనిస్థాన్, ఇరాన్ జరుగుతున్న పరిణామాలతోనైనా బుద్ధి తెచ్చుకుని సక్రమ మార్గంలో నడవాలని బిజెపికి సూచించారు. సిపిఎం జనచైతన్య యాత్రలో భాగంగా గురువారం ఖమ్మం జిల్లా చింతకాని మండలం నాగులవంచలో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. విద్యా,వైద్య, పారిశ్రామిక రంగాలన్నింటినీ కార్పొరేట్లకు కట్టబెడుతున్న వైనం, దానివల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్న తీరును వివరిస్తూ చేప కథను చెప్పారు. భవిష్యత్తును శాసించే వ్యవసాయ రంగంపై అంబానీ, అదానీ కన్ను పడిందన్నారు. వారికి సేవ చేయడంలో భాగంగానే మోడీ సర్కారు మూడు వ్యవసాయక చట్టాలను తెచ్చిందని విమర్శించారు. విద్యుత్ సవరణ బిల్లుతో వ్యవసాయానికి అందుతున్న ఉచిత కరెంటు, పేదలకు అందుతున్న సబ్సిడీలన్నీ రద్దయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. పరిశ్రమల యాజమాన్యాలకు అనుకూలంగా కార్మికకోడ్‌లు తెచ్చి కార్మికులను కట్టు బానిసలుగా మార్చుతున్న తీరును వివరించారు. బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైందన్నారు. దాన్ని కప్పిపుచ్చుకునేందుకు కులం, మతం, ప్రాంతం పేరుతో ప్రజల్ని విభజించి రాజకీయ లబ్ధి పొందే పనిలో బిజెపి ఉందని విమర్శించారు. చట్టసభల్లో ఎంపిలు, ఎమ్మెల్యేలు ఉన్నా, లేకపోయినా రైతులు, కార్మికులు, ప్రజల పక్షాన పోరాడేది ఎర్రజెండాలేనని నొక్కి చెప్పారు.

కలెక్టరేట్ ఎదుట రైతుల ధర్నా

రాలిన వరి కంకులు, మామిడి కాయలతో నిరసన

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

వడగండ్ల వానకు నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలని ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో గురువారం రాలిపోయిన వరి కంకులు, మామిడికాయలతో ఆందోళన నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్యకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు తుమ్మల వెంకటరెడ్డి మాట్లాడుతూ.. గోవిందరావుపేట మండలం కర్లపెల్లి ఉమ్మడి గ్రామపంచాయతీలోని 300 ఎకరాల వరి పైరు వడగండ్ల వానకు దెబ్బతిందని తెలిపారు. మామిడి చెట్లు మొత్తం కూలిపోయాయని, తీవ్ర నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ శాఖ అధికారులు వెంటనే సర్వే నిర్వహించాలని డిమాండ్ చేశారు. గతంలో నామమాత్రంగా సర్వే నిర్వహించారని, ఈసారన్నా ప్రతి రైతు పొలం తిరిగి సర్వే చేయాలని డిమాండ్ చేశారు. కర్లపల్లి ఉమ్మడి పంచాయతీలో నష్టపోయిన పొలాలను సర్వే చేయిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చినట్టు తెలిపారు. రైతులను ఆదుకోకుంటే పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

48 గంటల్లో సమగ్ర నివేదిక

సిఎస్‌కు రాజ్‌భవన్ లేఖ

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజీపై తాజా పరిస్థితితో కూడిన నివేదికను 48 గంటల్లో సమర్పించాలని సిఎస్ శాంతికుమారితో పాటు డిజిపి, టిఎస్‌పిఎస్‌సి చైర్మెన్‌ను రాజ్‌భవన్ కోరింది. గవర్నర్ ఆదేశాల మేరకు రాజ్‌భవన్ కార్యాలయం గురువారం వారికి లేఖలు పంపించింది. నివేదికలో సిట్ విచారణ తాజా పరిస్థితి, అనుమతి తీసుకుని లేదా అనుమతి లేకుండా పరీక్షలు రాసిన టీఎస్‌పీఎస్సీ రెగ్యులర్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల వివరాలు, పరీక్షల్లో వారికొచ్చిన మార్కులు, సిద్ధపడేందుకు తీసుకున్న సెలవులు తదితర వివరాలను కూడా సమర్పించాలని లేఖలో పేర్కొంది.

బిజెపి పీడను వదిలించాలి

- ఆ పార్టీకి మానవ ధర్మం అక్కర్లేదు..మనుధర్మం కావాలి
- ప్రజాస్వామ్య హక్కులను పూర్తిగా కాలరాస్తోంది
- సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు
- హామీలు ఇచ్చి గెలిచిన ఎంపి ఏం చేస్తున్నారని ప్రశ్న
- ఆదిలాబాద్‌లో జన చైతన్య యాత్ర ప్రారంభం

జన చైతన్య యాత్రను ప్రారంభిస్తున్న బివి రాఘవులు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తూ దుష్ట పరిపాలన సాగిస్తున్న బిజెపి ప్రభుత్వ పీడను వదిలించుకోవాలని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు స్పష్టం చేశారు. భారత రాజ్యాంగం మానవ ధర్మాన్ని చెబితే బిజెపి మాత్రం మనుధర్మం అమలు చేయాలని చూస్తోందని విమర్శించారు. వ్యక్తుల స్వేచ్ఛను హరిస్తూ రాజ్యాంగ హక్కులను కాలరాస్తోందని... కేంద్రంలోని కాషాయ ప్రభుత్వం దళితులు, గిరిజనులను బతకనీయడం లేదని తెలిపారు. బిజెపి మతోన్మాద, కార్పొరేట్ విధానాలను వ్యతిరేకిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన రెండోదశ జనచైతన్యయాత్ర ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ప్రారంభమైంది. పార్టీ కార్యదర్శివర్గ సభ్యుడు ఎస్.వీరయ్య నేతృత్వంలో ఈ జనచైతన్య యాత్ర జరుగుతోంది. గురువారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఈ యాత్రను బివి రాఘవులు ప్రారంభించారు. పార్టీ జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ అధ్యక్షతన నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు.

దేశాన్ని లూటీచేయడమే బిజెపి పని

'బిజెపి ప్రభుత్వం ఏర్పడి ఎనిమిదేండ్లు అవుతోంది. ఆ పార్టీ డబుల్ ఇంజన్ ఉండాలని చెబుతోంది. ఆదిలాబాద్‌లో ఆ పార్టీ ఎంపినీ గెలిపించారు. కానీ ఆదిలాబాద్ జిల్లాను ఎందుకు అభివృద్ధి చేయడం లేదు. 2014లో ఓటువేసి గెలిపిస్తే అచ్ఛేదిన్ వస్తాయని మోడీ చెప్పారు ప్రతి ఏడాది 2కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పారు ఇప్పటి వరకు దేశంలో 16కోట్ల మందికి ఉద్యోగాలు వచ్చి ఉండాలి కానీ ఇవేమీ జరగలేదు. వివిధ రంగాల్లో ఉన్న ఉద్యోగాలను తీసివేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను మూసివేస్తున్నారు. ఇవేనా అచ్ఛేదిన్ అంటే' అని రాఘవులు ప్రశ్నించారు. స్విస్ బ్యాంకులో దాచుకున్న రూ.లక్షల కోట్లను తీసుకొచ్చి అందరికీ పంచుతామని నేరుగా పేదల ఖాతాల్లో జమ అవుతాయని చెప్పారు. కానీ ఎక్కడా జమ అయిన దాఖలాలు లేవు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇంకా ఎక్కువ డబ్బులు స్విస్ బ్యాంకులకు వెళ్తున్నాయని తెలిపారు. అదాని దోచుకున్న డబ్బులన్ని అక్కడికే వెళ్తున్నాయని చెప్పారు. 1998లో మూతపడిన సిసిఐని ఇప్పటి వరకు తెరవలేదు. ఈ పరిశ్రమ ప్రభుత్వ రంగమే కదా? ఎందుకు తెరవలేదని ప్రశ్నించారు. చుట్టుపక్కల 14లక్షల ఎకరాల్లో పత్తి పండుతుంది. ఇక్కడ కనీసం పది పరిశ్రమలు పెట్టొచ్చు అయినా వాటి గురించి పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపిగా గెలిపిస్తే సిసిఐని తెరిపిస్తామని హామీనిచ్చిన స్థానిక బిజెపి ఎంపి ఏం చేస్తున్నారని మండిపడ్డారు. దేశాన్ని లూటీ చేయడం, ప్రజలను మోసం చేయడమే మోడీ పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. వెనుకబడిన ప్రాంతాలకు రూ.50కోట్లు కేటాయించి అభివృద్ధి చేస్తామని రాష్ట్ర విభజన చట్టంలో చెప్పారు కానీ ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. ఆదిలాబాద్-ఆర్మూర్ రైల్వేలైన్‌ను పట్టించుకోవడం లేదని, గిరిజన యూనివర్సిటీ పెట్టడం లేదన్నారు.

స్వేచ్ఛ లేకుండా పోయింది

మోడీ మన్‌కీబాత్ అంటున్నారని కానీ ఎవరైనా మనసులో మాట చెప్పినా, ప్రశ్నించినా వారిపై ఇడి, సిబిఐ, ఎన్ఐఏ వంటి వారిని పంపిస్తున్నారని రాఘవులు అన్నారు. సిసోడియా, కవితతో పాటు ఎల్‌డీఎఫ్ మంత్రుల దగ్గరికీ ఈ సంస్థలను పంపించారని గుర్తుచేశారు. బిజెపి వాళ్ల జోలికి మాత్రం వెళ్లడం లేదని వారి స్నేహితులకు ఒక రూలు, వేరే వారికి మరో రూలు ఉంటుందా అని ప్రశ్నించారు. ఆంధ్రాకు సిఐడి, ఇన్‌కంట్యాక్స్ వారు కూడా వెళ్లడం లేదని తెలిపారు. ఇదేనా ప్రజాస్వామ్యం అని ప్రశ్నించారు. మేధావులను జైళ్లలో పెడుతున్నారని అన్నారు. ప్రకృతికి మనుషుల మధ్య తేడాలు లేవని కానీ బిజెపికి మాత్రం మనుషుల మధ్య తేడాలు ఉంటాయని చెప్పారు. కులాలు, మతాల మధ్య వైషమ్యాలు పెంచి తన్నుకుచచ్చేలా చేస్తోందని, ఇలా ఉంటే దేశం ఎలా అభివృద్ధి చెందుతుందని అన్నారు. బిజెపి మత కలహాలు తప్ప అభివృద్ధి గురించి మాట్లాడటం లేదన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ ఇలా మిగతా అన్ని పార్టీల కంటే బిజెపి ప్రమాదకరమని వ్యాఖ్యానించారు. 2024 ఎన్నికల్లో బిజెపిని వదిలించుకోలేకపోతే చాలా ప్రమాదం మంచుకొస్తుందని, ప్రజలు ఆ దిశగా ఆలోచన చేయాలని సూచించారు. సిపిఎం సోషలిజం కోసం పోరాడుతుందని రైతుకు గిట్టుబాటు ధర, అంగన్‌వాడీల క్రమబద్ధీకరణ ఇలా పేద వర్గాల సంక్షేమం కోసం కృషిచేస్తుందని తెలిపారు.

బడాబాబుల బొజ్జలు నింపుతోంది..
సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎస్ వీరయ్య

బిజెపి ప్రభుత్వం దేశంలో దుర్మార్గమైన, ప్రమాదకరమైన పాలన సాగిస్తోందని పేదల మూలిగలను పీల్చి బడాబాబుల బొజ్జలు నింపుతోందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య అన్నారు. ప్రజల అమాయకత్వం, వెనుకబాటుతనాన్ని ఆసరాగా చేసుకొని మోసం చేయడం నేర్చుకుందని వివరించారు. మోడీ అంబానీ, ఆదానీల బొజ్జలు నింపే ప్రయత్నం చేస్తున్నారని ఈ విషయాన్ని ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. పోడు సమస్యలపై సిపిఎం, వామపక్షాలు పోరాటం చేసినట్టు ఎవరూ చేయలేరని వ్యాఖ్యానించారు. ఇండ్ల స్థలాలు, కనీస వేతనాలు పెంపు, ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా చేసిన పోరాటాల్లో ఎర్రజెండా ముందు వరుసలో ఉందని తెలిపారు.

బిజెపి మహమ్మారి ప్రమాదాన్ని గుర్తించకపోతే ఆదిలాబాద్‌కే కాకుండా దేశానికి కూడా తీవ్రనష్టమని వ్యాఖ్యానించారు. గిరిజనుల జనాభా ప్రకారం రిజర్వేషన్లు పెంచాలని అనేక ఏండ్లుగా పోరాడుతున్నా మోడీ పెంచేందుకు సిద్ధంగా లేరని, ఎస్‌సి, ఎస్‌టి యాక్ట్‌ను సవరించి దాని కోరలు పీకేసి దళితులు, గిరిజనులను వంచిస్తోందని తెలిపారు. ఆదిలాబాద్ అభివృద్ధి చెందుతుందని ఇక్కడ బిజెపి ఎంపీని గెలిపించారని, కానీ సిసిఐని తుక్కు కింద అమ్ముతున్నారని మండిపడ్డారు. ఎంపీ సోయం ఏం చేస్తున్నారని మండిపడ్డారు. సీసీఐ భూములను కొంత మంది కబ్జా చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని తెలిపారు. ఎంపి సోయం బాపురావుకు సోయి ఉంటే గిరిజనులను మోసం చేసిన బిజెపి పార్టీ అవసరం లేదని చెప్పాలని, ఆయన ఈ ప్రకటన చేస్తే పార్టీ తరుపున సన్మానం చేస్తామన్నారు.

మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
I.A.No. 328 / 2022
A.S.No. 04 / 2016
సన్నేబోయిన శ్రీరాములు (Died)
మరియు వగైరాలు - పిటిషనర్స్
-Vs-
చాకిచర్ల సంజీవరావు
మరియు వగైరాలు - రెస్పాండెంట్స్
To,
R4- **శ్రీమతి. చాకిచర్ల సత్యవతి,** W/o **రామకృష్ణరావు,**
R5- **శ్రీమతి. బాలత్రిపుర సుందరి,** W/o **రామకృష్ణరావు,**
R6- **చాకిచర్ల శివకుమార్,** S/o **రామకృష్ణరావు,**
R4 to R6 R/o హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం.
సార్ / మేడమ్,
పై నెంబరు పిటిషన్ నందు పిటిషనర్స్, మీ మీద పిటిషన్‌ను దాఖలు చేసియుండుట వలన మీరు స్వతహాగా గానీ, మీ నుంచి సంపూర్ణముగా సంజాయిషీ పొందిన లాయర్ ద్వారా గానీ సదరు పిటిషన్ ప్రత్యుత్తరములు చెప్పగలందులకు **తే03-04-2023దిన** వాయిదా వేయబడి ఉన్నది. కావున పై తేదీన **ఉదయం గం॥ 10.30 నిమిషములకు** పై కోర్టువారి ఎదుట హాజరై మీ సంజాయిషీని వ్రాతమూలకంగా తెలుపుకొనవలసినదిగా మిమ్మల్ని ఆదేశించడమైనది. పై తేదీ యందు మీరు హాజరు కాకుండా తప్పినయెడల మీ పరోక్షమందు పై పిటిషన్‌ను తీర్మానించెదరు.
వాయిదా: **03-04-2023**
(పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
శ్రీ పెన్నా కృష్ణయ్య
శ్రీ నాదెళ్ళ యల్లమందరావు
పిటిషనర్స్ తరపు అడ్వకేట్లు
కందుకూరు-523105
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
A.S.No. 04 / 2016
సన్నేబోయిన శ్రీరాములు (Died)
మరియు వగైరాలు - అప్పిలెంటు
-Vs-
చాకిచర్ల సంజీవరావు
మరియు వగైరాలు - రెస్పాండెంట్స్
To,
R4- **శ్రీమతి. చాకిచర్ల సత్యవతి,** W/o **రామకృష్ణరావు,**
R5- **శ్రీమతి. బాలత్రిపుర సుందరి,** W/o **రామకృష్ణరావు,**
R6- **చాకిచర్ల శివకుమార్,** S/o **రామకృష్ణరావు,**
R4 to R6 R/o హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం.
సార్ / మేడమ్,
పై నెంబరు అప్పీల్ నందు అప్పిలెంటు మీ మీద అప్పీల్‌ను దాఖలు చేసియుండుట వలన మీరు స్వతహాగా గానీ, మీ నుంచి సంపూర్ణముగా సంజాయిషీ పొందిన లాయర్ ద్వారా గానీ సదరు అప్పీల్ ప్రత్యుత్తరములు చెప్పగలందులకు **తే03-04-2023దిన** వాయిదా వేయబడి ఉన్నది. కావున పై తేదీన **ఉదయం గం॥ 10.30 నిమిషములకు** పై కోర్టువారి ఎదుట హాజరై మీ సంజాయిషీని వ్రాతమూలకంగా తెలుపుకొనవలసినదిగా మిమ్మల్ని ఆదేశించడమైనది. పై తేదీ యందు మీరు హాజరు కాకుండా తప్పినయెడల మీ పరోక్షమందు పై అప్పీలును తీర్మానించెదరు.
వాయిదా: **03-04-2023**
(పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
శ్రీ పెన్నా కృష్ణయ్య
శ్రీ నాదెళ్ళ యల్లమందరావు
అప్పిలెంట్ తరపు అడ్వకేట్లు
కందుకూరు-523105
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
I.A.No. 327 / 2022
A.S.No. 04 / 2016
సన్నేబోయిన శ్రీరాములు (Died)
మరియు వగైరాలు - పిటిషనర్స్
-Vs-
చాకిచర్ల సంజీవరావు
మరియు వగైరాలు - రెస్పాండెంట్స్
To,
R4- **శ్రీమతి. చాకిచర్ల సత్యవతి,** W/o **రామకృష్ణరావు,**
R5- **శ్రీమతి. బాలత్రిపుర సుందరి,** W/o **రామకృష్ణరావు,**
R6- **చాకిచర్ల శివకుమార్,** S/o **రామకృష్ణరావు,**
R4 to R6 R/o హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం.
సార్ / మేడమ్,
పై నెంబరు పిటిషన్ నందు పిటిషనర్స్, మీ మీద పిటిషన్‌ను దాఖలు చేసియుండుట వలన మీరు స్వతహాగా గానీ, మీ నుంచి సంపూర్ణముగా సంజాయిషీ పొందిన లాయర్ ద్వారా గానీ సదరు పిటిషన్ ప్రత్యుత్తరములు చెప్పగలందులకు **తే03-04-2023దిన** వాయిదా వేయబడి ఉన్నది. కావున పై తేదీన **ఉదయం గం॥ 10.30 నిమిషములకు** పై కోర్టువారి ఎదుట హాజరై మీ సంజాయిషీని వ్రాతమూలకంగా తెలుపుకొనవలసినదిగా మిమ్మల్ని ఆదేశించడమైనది. పై తేదీ యందు మీరు హాజరు కాకుండా తప్పినయెడల మీ పరోక్షమందు పై పిటిషన్‌ను తీర్మానించెదరు.
వాయిదా: **03-04-2023**
(పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
శ్రీ పెన్నా కృష్ణయ్య
శ్రీ నాదెళ్ళ యల్లమందరావు
పిటిషనర్స్ తరపు అడ్వకేట్లు
కందుకూరు-523105
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
I.A.No. 329 / 2022
A.S.No. 04 / 2016
సన్నేబోయిన శ్రీరాములు (Died)
మరియు వగైరాలు - పిటిషనర్స్
-Vs-
చాకిచర్ల సంజీవరావు
మరియు వగైరాలు - రెస్పాండెంట్స్
To,
R4- **శ్రీమతి. చాకిచర్ల సత్యవతి,** W/o **రామకృష్ణరావు,**
R5- **శ్రీమతి. బాలత్రిపుర సుందరి,** W/o **రామకృష్ణరావు,**
R6- **చాకిచర్ల శివకుమార్,** S/o **రామకృష్ణరావు,**
R4 to R6 R/o హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం.
సార్ / మేడమ్,
పై నెంబరు పిటిషన్ నందు పిటిషనర్స్, మీ మీద పిటిషన్‌ను దాఖలు చేసియుండుట వలన మీరు స్వతహాగా గానీ, మీ నుంచి సంపూర్ణముగా సంజాయిషీ పొందిన లాయర్ ద్వారా గానీ సదరు పిటిషన్ ప్రత్యుత్తరములు చెప్పగలందులకు **తే03-04-2023దిన** వాయిదా వేయబడి ఉన్నది. కావున పై తేదీన **ఉదయం గం॥ 10.30 నిమిషములకు** పై కోర్టువారి ఎదుట హాజరై మీ సంజాయిషీని వ్రాతమూలకంగా తెలుపుకొనవలసినదిగా మిమ్మల్ని ఆదేశించడమైనది. పై తేదీ యందు మీరు హాజరు కాకుండా తప్పినయెడల మీ పరోక్షమందు పై పిటిషన్‌ను తీర్మానించెదరు.
వాయిదా: **03-04-2023**
(పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
శ్రీ పెన్నా కృష్ణయ్య
శ్రీ నాదెళ్ళ యల్లమందరావు
పిటిషనర్స్ తరపు అడ్వకేట్లు
కందుకూరు-523105
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

బిజెపితో పొంచి ఉన్న ప్రమాదం

- కష్టజీవులకు అండగా ఉండేది కమ్యూనిస్టులే...
- తమ్మినేని సూచనతో కౌలు రైతులకూ పంట నష్టపరిహారమిస్తున్న సిఎం : మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్
- దేశానికి బిజెపి ప్రమాదమంటూ హెచ్చరిక
- మోడీకి ఒక్క క్షణం పాలించే అర్హత లేదు : తమ్మినేని
- ఖమ్మంలో జనచైతన్య యాత్ర జోష్...

సభలో మాట్లాడుతున్న తమ్మినేని

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

దేశానికి బిజెపి రూపంలో తీవ్ర ప్రమాదం పొంచి ఉందని, శత్రువును ఐక్యంగా ఎదుర్కోవాల్సిన తరుణం ఆసన్నమైందని రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ స్పష్టం చేశారు. కార్పొరేట్ల కోసం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పేదలపై దాడిని తీవ్రతరం చేస్తున్న తరుణంలో సమాజానికి కమ్యూనిస్టుల అవసరం ఎంతో ఉందని ఆయన నొక్కి చెప్పారు. అధికారం ఉన్నా, లేకున్నా కష్టజీవులకు అండగా ఉండేది ఎర్రజెండాయేనని వ్యాఖ్యానించారు. పంటలు దెబ్బతిన్న క్రమంలో నష్టాన్ని అంచనా వేయడానికి ఖమ్మం జిల్లాకు వచ్చిన సిఎం కెసిఆర్‌కు... సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, సాగుదారుల్లో ఎక్కువగా కౌలు రైతులే ఉన్నారని, వారికి పంట నష్ట పరిహారం అందేలా చూడాలంటూ సూచించారని మంత్రి తెలిపారు. ఈ క్రమంలో కౌలు రైతులకు పంట నష్టపరిహారం వెంటనే అందేలా చూడాలంటూ సిఎం ఆదేశించారని తెలిపారు. సిపిఎం ఆధ్వర్యంలో తలపెట్టిన జనచైతన్య యాత్ర ఏడో రోజైన గురువారం ఖమ్మం నగరానికి చేరింది. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వర్‌రావు అధ్యక్షతన నిర్వహించిన సభలో మంత్రి పువ్వాడ మాట్లాడారు. నిరంతరం ప్రజల్ని చైతన్యపరుస్తూ కష్టజీవుల పక్షాన నిలిచేది కమ్యూనిస్టులేనని ఆయన ఈ సందర్భంగా అన్నారు. కార్మికుల, కర్షకుల కష్టాలు దగ్గరగా చూస్తూ వారికి న్యాయం చేయాలని కొట్లాడే ఎర్రజెండాల తీరు ఎప్పటికీ ఆదర్శనీయమేనన్నారు. న్యాయం వైపే వారు ఉంటారనేది సహజ సూత్రమన్నారు. ఖమ్మం జిల్లాకు పూర్వ వైభవం రావాలని, వామపక్ష పార్టీల నేతలు చట్టసభలకు మళ్లీ రావాలని ఆకాంక్షించారు. ఖమ్మం జిల్లాలో వామపక్షాలకు సిఎం కెసిఆర్ ఎన్ని సీట్లు ఇచ్చినా తాము దగ్గరుండి గెలిపించుకుంటామని తెలిపారు. ఈ జిల్లాను వామపక్షాలు-బిఆర్ఎస్ కంచుకోటగా మార్చాలన్నారు. తానూ కష్టజీవులకు అండగా ఉండే కుటుంబం నుంచే వచ్చాననీ, పేదలకు అండగా ఉంటానని హామీనిచ్చారు. మోడీ ప్రభుత్వ ప్రయివేటీకరణ విధానాలతో ఉన్న ఉద్యోగాలను కోల్పోతున్న దుస్థితి నేడు దేశంలో నెలకొందన్నారు. పోర్టులు, ఎయిర్‌పోర్టులు, రోడ్లు, సహజ వనరులను మోడీ సర్కారు గంపగుత్తగా అంబానీ, ఆదానీలకు కట్టబెడుతున్నదని విమర్శించారు. ఎస్‌బిఐ, ఎల్‌ఐసి సంస్థలకు వేల కోట్ల రూపాయల కుచ్చుటోపీ పెట్టిన ఆదానీ అక్రమాలపై సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జెపిసి) ఎందుకు వేయడం లేదని ప్రశ్నించారు. దేశంలోని ప్రతిపక్షపార్టీల నేతలను వేధించేందుకు ఇడి, సిబిఐ సంస్థలను బిజెపి వాడుకుంటున్న తీరును వివరించారు. ఆ పార్టీని వెనక్కి కొట్టేందుకు ఐక్యంగా ముందుకు పోవాలని పిలుపునిచ్చారు.

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ..మోడీకి దేశాన్ని క్షణం కూడా పరిపాలించే అర్హత లేదన్నారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాల చొప్పున తొమ్మిదేళ్లలో 18 కోట్ల ఉద్యోగాలను కేంద్రం భర్తీ చేయాల్సి ఉందని అన్నారు. అవన్నీ భర్తీ అయితే దేశంలో నిరుద్యోగ సమస్యే ఉండబోదన్నారు. కానీ మోడీ పాలనలో నిరుద్యోగ రేటు గరిష్ట స్థాయికి చేరిందని ఆందోళన వ్యక్తం చేశారు. బిజెపిని గెలిపిస్తే విదేశాల నుంచి రూ.80 లక్షల కోట్ల నల్లధనాన్ని తెప్పించి ఒక్కొక్కరి ఖాతాలో రూ.15 లక్షలు వేస్తానన్న మోడీ హామీ ఏమైందని ప్రశ్నించారు. 2022 నాటికి అందరికీ ఇండ్లు కట్టిస్తామనీ, రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామంటూ నమ్మబలికిన బిజెపి... జనాన్ని నిండా ముంచిందని విమర్శించారు. అంబానీ, అదానీలకు మార్కెట్లు, వ్యవసాయాన్ని కట్టబెట్టేందుకు మూడు నల్ల చట్టాలు తెచ్చిందని గుర్తు చేశారు. ఆ క్రమంలో ఢిల్లీలో రైతులు సుధీర్ఘంగా పోరాటం చేసి ప్రధాని చేత క్షమాపణ చెప్పించారని తెలిపారు. దేశాన్ని ప్రపంచంలోనే అగ్రభాగాన నిలబెడతానన్న మోడీ ప్రపంచ దేశాల ముందు దేశ గౌరవాన్ని నట్టేన ముంచుతున్నారని విమర్శించారు. బిజెపి నేతలు మతం, కులం, ఆహారపు అలవాట్ల పేరుతో మైనారిటీలపై దాడులు చేయిస్తున్నారని విమర్శించారు. కేంద్రంలోని బిజెపి రాజ్యాంగంపై దాడిని తీవ్రతరం చేసిందనీ, లౌకిక ప్రజాస్వామిక విలువలకు తూట్లు పొడుస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్ఎస్ఎస్ సిద్ధాంతకర్తలు మనుధర్మాన్నే అసలు సిసలు రాజ్యాంగంగా అమలు చేయాలంటూ చెప్పగా నేడు బిజెపి ప్రభుత్వం సరిగ్గా దాన్నే అనుసరిస్తోందని తెలిపారు. బీసీ కుల గణన చేసి వారికి రిజర్వేషన్లు పెంచాలంటూ అన్ని పార్టీలు డిమాండ్ చేస్తుంటే బీసీ ప్రధానిగా చెప్పుకునే మోడీ కనీసం ఆ అంశంపై స్పందించడం లేదని విమర్శించారు. దేశంలోని ప్రతిపక్ష పార్టీల నేతల మీద ఈడీ, సీబీఐ దాడులు చేయిస్తున్నారని వాపోయారు. వాటిని అడ్డం పెట్టుకుని బిజెపిలో చేరుతారా? జైలుకెళ్తారా? అని బెదిరిస్తున్న తీరును వివరించారు. అసలు ప్రొడక్షనే లేని అదానీ కంపెనీల ద్వారా అతనికి రూ.17 లక్షల కోట్ల ఆదాయం ఎలా పెరిగిందంటూ తమ్మినేని ఈ సందర్భంగా ప్రశ్నించారు. ఆయనపై విచారణ ఎందుకు చేపట్టడం లేదని నిలదీశారు. మునుగోడులో బిజెపి ఓటమి కమ్యూనిస్టుల వల్లనే సాధ్యమైందనీ, భవిష్యత్తులోనూ ఆ పార్టీని అడ్డుకుంటామని చెప్పారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు మాట్లాడుతూ..మతం పేరిట ప్రజల మధ్య చిచ్చు పెడుతున్న బిజెపిని దేశం నుంచి పారదోలటమే తమ లక్ష్యమన్నారు. వాల్‌మార్టు, డీమార్టు రాకతో ఖమ్మం నగరంలో చిరువ్యాపారులు, దుకాణదారులు జీవనోపాధిని కోల్పోతున్న క్రమాన్ని వివరించారు. మార్కెట్ వ్యవస్థ అంబానీ, అదానీ చేతుల్లోకి వెళ్తే సామాన్యులు బతకడమే కష్టంగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. సభలో జనచైతన్య యాత్ర బృంద నాయకుడు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు భాస్కర్, మల్లు లక్ష్మి, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి వెంకట్, సిఐటియు అఖిల భారత కోశాధికారి ఎం సాయిబాబు, రాష్ట్ర నాయకులు బుర్రి ప్రసాద్, కోట రమేశ్, యర్రా శ్రీకాంత్, సిపిఐ, సిపిఎం, బిఆర్ఎస్ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

జనచైతన్య యాత్రపై పోలీసుల దాడి

- నిర్మల్ జిల్లాలో అరాచకం
- వేదికపైకి వచ్చి మైక్ కట్ చేసిన డిఎస్‌పి
- ఆర్ఎస్ఎస్, బిజెపి వంత పాడిన పోలీసులు : ఎస్.వీరయ్య
- దాడిపై తమ్మినేని ఖండన

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

బిజెపి, ఆర్ఎస్ఎస్ విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం చేపట్టిన జన చైతన్య యాత్రపై పోలీసులు దాడి చేశారు. నిర్మల్ జిల్లాలో యాత్ర ప్రధాన ప్రచారకర్త.. పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య మాట్లాడుతుండగానే.. డీఎస్పీ జీవన్‌రెడ్డి వేదిక మీదకు దూసుకొచ్చారు. మైక్ కట్ చేయాలన్నారు. ఒక రాజకీయ పార్టీ వేదిక మీదకు దూసుకురావడమే కాకుండా.. వారించిన కార్యకర్తలపై దురుసుగా ప్రవర్తించారు. మైక్ వైర్లు లాగేశారు. లైట్లు ఆపేశారు. కరెంటు వైర్లను తెంచేందుకు తీవ్రంగా ప్రయత్నించారు. అడ్డుకునేందుకు ప్రయత్నించిన కార్యకర్తలపై కేసులు పెడతామని డీఎస్పీ బెదిరించారు.

"రాష్ట్ర డిజిపి పర్మీషన్ ఇచ్చిన తరువాత మీరెలా మా సభను ఆపుతారు? మా వేదిక మీదకు మీరెలా వస్తారు? రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా మీ పోలీసులంతా పని చేస్తున్నారా? మేము బిజెపి, ఆర్ఎస్ఎస్‌ను విమర్శిస్తే మీరెందుకు ఉలిక్కి పడుతున్నారు? నిర్మల్ పోలీసులు బిజెపి, ఆర్ఎస్ఎస్ ముసుగుగా పని చేస్తున్నారా?' అని ఎస్.వీరయ్య, యాత్ర ప్రతినిధి బృందం అడివయ్య, స్కైలాబ్, ఆశయ్య, జయలక్ష్మి, జగదీష్, లెల్లెల బాలకృష్ణ నిర్మల్ డీఎస్పీని వేదిక మీదనే నిలదీశారు. దాంతో ఎలాంటి సమాధానమూ చెప్పకుండా వెళ్లిపోయిన డీఎస్పీ.. మళ్లీ సభ పున్ణప్రారంభమవ్వగానే వేదిక వద్దకు దూసుకొచ్చి అరాచకం సృష్టించేందుకు ప్రయత్నించారు. సభికులు, కార్యకర్తలు తీవ్రంగా ప్రతిఘటించారు. బిజెపి విధానాలను వ్యతిరేకిస్తూ సిపిఎం చేపట్టిన యాత్రపై నిర్మల్‌లో పోలీసులు అడ్డుకోవడం దారుణమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఖండించారు.

ప్రమోషన్లు ఇవ్వకుండా ఎస్ఐ ఉద్యోగులకు అన్యాయం

- సిఎంకు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ లేఖ

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

ఎస్ఐ ఉద్యోగులకు ప్రమోషన్లు ఇవ్వకుండా అన్యాయం జరుగుతున్నదని, సత్వరం వారికి న్యాయం చేయాలని బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ గురువారం సీఎం కేసీఆర్‌కు లేఖ రాశారు. ఉమ్మడి రాష్ట్రంలో 2009 సంవత్సరంలో వచ్చిన నోటిఫికేషన్ ద్వారా తెలంగాణకు చెందిన హైదరాబాద్ రేంజ్(మల్టిజోన్ 2) నుంచి 434 మంది, వరంగల్ రేంజ్ (మల్టిజోన్ 1) నుంచి 150 మంది ఎస్ఐ ఉద్యోగాలు పొందారని పేర్కొన్నారు. వరంగల్ రేంజ్‌కు చెందిన 150 మంది, హైదరాబాద్ రేంజ్‌కు చెందిన 220 మంది ఇప్పటి వరకు ఎస్ఐలు, ఇన్‌స్పెక్టర్లుగా పదోన్నతి పొందారని తెలిపారు. 2012 సంవత్సరంలో ఎస్ఐలుగా ఉద్యోగాలు పొందిన 40 మంది కూడా పదోన్నతి పొందారని పేర్కొన్నారు. కాని.. 2009 బ్యాచ్‌కు చెందిన మిగిలిన 214 మందికి మాత్రం ఇప్పటివరకు ప్రమోషన్ ఇవ్వకుండా అన్యాయం జరిగిందని తెలిపారు.దీంతో సొంత బ్యాచ్‌కు చెందిన మిత్రులు, జూనియర్లు వీరికి పై అధికారులయ్యారని పేర్కొన్నారు. ఇది 214 మంది ఆత్మగౌరవ సమస్యగా మారి, మానసిక ఇబ్బందికి గురవుతున్నారని తెలిపారు. వీరికి వెంటనే న్యాయం చేయాలని కోరారు.

ఆర్‌అండ్‌బి పనులపై మంత్రి సమీక్ష

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రంలో ఆర్అండ్‌బి శాఖ పరిధిలో జరుగుతున్న పలు పనుల పురోగతిపై రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి సమీక్ష చేశారు. గురువారం హైదరాబాద్ ఎర్రమంజిల్‌లోని ఆ శాఖ ప్రధాన కార్యాలయంలో ఈఎన్సీ గణపతిరెడ్డి, సీఈ సతీష్, డీసీ రోడ్స్ దివాకర్, ఎస్ఈ సత్యనారాయణ తదితరులు హాజరయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన పీరియాడికల్ రెన్యూవల్ రోడ్ల మరమ్మతుల పనుల పురోగతిపై చర్చించారు. ముందస్తుగా నిర్ణయించిన ప్రణాళిక ప్రకారం జూన్ నాటికి అన్ని పనులు పూర్తి కావాలని అధికారులకు మంత్రి స్పష్టం చేశారు. ప్రతీవారం తానే స్వయంగా రోడ్ల పనుల ప్రగతిని పరిశీలిస్తానని మంత్రి అధికారులతో అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్మిస్తున్న పలు వంతెనలు, ఆర్ఒబిలు, ఆర్‌యుబిల విషయమై కూడా పనుల పురోగతిపై సీఈ సతీష్‌తో చర్చించారు. నిర్ణీత గడువులోగా అన్ని పనులు పూర్తి కావాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం హుస్సేన్‌సాగర్ తీరాన అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సచివాలయం, 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం, అమర వీరుల స్మారక చిహ్నం పనుల పురోగతిపై ఇంజినీర్ ఇన్ చీఫ్ గణపతిరెడ్డితో మాట్లాడారు. ప్రారంభ తేదీలు ముఖ్యమంత్రి కెసిఆర్ ఇప్పటికే నిర్ణయించిన నేపథ్యంలో తుదిదశ నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేసి ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లు చేయాలని ఉన్నతాధికారులను ఆదేశించారు.

విఆర్‌ఎ ఆత్మహత్య

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఆర్థిక ఇబ్బందులతో విఆర్ఎ పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. ఈ ఘటన నిజామాబాద్ జిల్లా నవీపేట్ మండలంలోని ఆశాజ్యోతి కాలనీలో గురువారం జరిగింది. ఇందుకు సంబంధించి ఎస్ఐ రాజారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. చెట్టుమీది క్రాంతి కుమార్(28) ఏడేళ్లుగా బినోల విఆర్ఎగా విధులు నిర్వహిస్తున్నాడు. అయితే, కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులు, జీతాలు సకాలంలో రాకపోవడంతో సతమతమవుతున్నాడు. ఈ క్రమంలో భార్య ఇంటి నుంచి వెళ్లిపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురై పురుగుల మందు తాగాడు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి గురువారం మృతిచెందాడు. మృతుని తల్లి లక్ష్మి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఉగాది ఉత్సవాలకు సిఎం ఎందుకు రాలేదు

- టిపిసిసి ఉపాధ్యక్షులు నిరంజన్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన ఉగాది ఉత్సవాలకు సిఎం ఎందుకు రాలేదో చెప్పాలని పిసిసి ఉపాధ్యక్షులు జి నిరంజన్ డిమాండ్ చేశారు. గురువారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. గతంలో రవీంద్ర భారతి వేదికగా నిర్వహించే ఉగాది ఉత్సవాలను ప్రగతిభవన్ మార్చారనీ, ఈసారి రవీంద్ర భారతిలో నిర్వహించినప్పటికీ ఎందుకు పాల్గొనలేదన్నారు. ప్రజల ఆకాంక్షలను సీఎం కేసీఆర్ గౌరవించాలని కోరారు.

పేపర్ లీకేజీపై సిబిఐ విచారణ జరిపించాలి

- వైఎస్ షర్మిల

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

పేపర్ లీకేజీపై సిబిఐ విచారణ జరిపించాలని వైఎస్ఆర్‌టిపి అధ్యక్షులు వైఎస్ షర్మిల గురువారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు కెసిఆర్ ద్రోహం చేశారని విమర్శించారు. అసెంబ్లీ సాక్షిగా చెప్పిన 80 వేల ఉద్యోగాల నోటిఫికేషన్ మరిచిపోయిండని తెలిపారు. 26 వేల ఉద్యోగాలకే నోటిఫికేషన్లు ఇచ్చి వాటిని కూడా లీకేజీలతో గల్లంతు చేశారని పేర్కొన్నారు.బిస్వాల్ కమిటీ చెప్పిన 1.91 లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

సిసిఐ పరిశ్రమను పున:ప్రారంభించాలి

- లేనిపక్షంలో రైతులకు భూములు అప్పగించాలి
- సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు

నిర్వాసిత భూములను పరిశీలిస్తున్న బివి రాఘవులు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

మూతపడిన సిసిఐ పరిశ్రమను కేంద్ర ప్రభుత్వం వెంటనే పున:ప్రారంభించాలని, లేనిపక్షంలో రైతుల నుంచి సేకరించిన భూములను వారికే అప్పగించాలని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు డిమాండ్ చేశారు. ఆదిలాబాద్ పట్టణ శివారులోని సిసిఐ పరిశ్రమను గురువారం సాయంత్రం పార్టీ నాయకులతో కలిసి ఆయన సందర్శించారు. చుట్టుపక్కల పరిసరాల్లో పర్యటించి పరికరాలు, భారీ యంత్రాలను పరిశీలించారు. అనంతరం భూనిర్వాసితులతో మాట్లాడి వారి సమస్య తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిసిఐ మూతపడటంతో భూములు కోల్పోయిన రైతులతో పాటు ఉద్యోగులకు న్యాయం జరగడం లేదని, కొంత మంది ఈ భూములను లూటీ చేసే ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం బాగా నడిచే ప్లాంటును మూసివేసి ఆదిలాబాద్ జిల్లాను ఇంకా వెనుకబాటుకు గురిచేసిందని తెలిపారు. ఈ పరిశ్రమ తుక్కుగా మారలేదని.. తక్కును చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. 700 ఎకరాలను కబ్జా చేసేందుకు కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు గద్దల్లా చూస్తున్నారన్నారు. రూ.1500కోట్ల ఆస్తిని కేవలం రూ.150కోట్లకు కట్టబెట్టేలా కుట్ర జరుగుతోందని తెలిపారు. ఇందులో కొందరు పెద్దల హస్తం ఉందని చెప్పారు.

బిజెపిని గెలిపిస్తే ఈ పరిశ్రమను తెరిపిస్తామని ఎంపీ సోయం బాపురావు హామీ ఇచ్చారని, కానీ ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడంతో విఫలమయ్యారని విమర్శించారు. వాగ్దానాలు చేయడం వాటిని మర్చిపోవడం మోడీకి అలవాటేనన్నారు. బిజెపి నాయకులు మోసగాళ్లకు మోసగాళ్లలా తయారయ్యారని విమర్శించారు. భూములు కోల్పోయిన రైతులకు మద్దతుగా ఉంటామని, వారి తరఫున న్యాయ పోరాటం చేస్తామని చెప్పారు. ఆయన వెంట పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు డిజి నర్సింహారావు, రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్, జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్, సీనియర్ నాయకుడు బండి దత్తాత్రి, భూనిర్వాసితులు అరవింద్, ఈశ్వర్, విఠల్ తదితరులున్నారు.

క్లియర్ ప్రీమియం బ్రాండ్ అంబాసిడర్‌గా హృతిక్

హైదరాబాద్ : క్లియర్ ప్రీమియం వాటర్ తన బ్రాండ్ అంబాసిడర్‌గా బాలీవుడ్ హీరో హృతిక్ రోషన్‌ను నియమించుకున్నట్లు ప్రకటించింది. దేశ్‌కి క్లియర్ అనే నినాదంతో నాణ్యతకు పెద్దపీట వేస్తూ ఈ బ్రాండ్‌ను తీసుకొస్తున్నామని ఆ సంస్థ వ్యవస్థాపక సిఇఒ నయన్ షా పేర్కొన్నారు. ప్రజలకు నాణ్యమైన, స్వచ్ఛమైన నీటిని చేరవేయాలనే మా ప్రయాణంలో హతిక్ రోషన్ బాగస్వామి కావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఆయన అభిమానులు తమ నీటిని కూడా అభిమానిస్తారని భావిస్తున్నా మన్నారు.

హెచ్‌డిఎఫ్‌సి నుంచి రెగాలియా గోల్డ్ క్రెడిట్ కార్డ్

న్యూఢిల్లీ : హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ అధిక ఆదాయం కలిగిన వారి కోసం తన రెగాలియా శ్రేణీ క్రెడిట్ కార్డ్‌లను ఆవిష్కరించినట్లు తెలిపింది. అసమానమైన ఫీచరు, ప్రయోజనాలతో కూడిన సూపర్ ప్రీమియం రెగాలియా గోల్డ్ క్రెడిట్ కార్డ్‌ను విడుదల చేసినట్లు పేర్కొంది. ప్రయాణం, లైఫ్‌స్టైల్ ప్రయోజనాలు కలిగిన ఈ కార్డ్ ద్వారా ప్రీమియం బ్రాండ్‌ల సేకరణను అనుమతిస్తుందని పేర్కొంది. అయితే ఇది అధిక ఆదాయం కలిగిన వ్యక్తులకు అందుబాటులో ఉంటుందని తెలిపింది. వార్షిక ఖర్చుల ఆధారంగా ఏడాదికి రెండు విమానయాన టికెట్లను పొందే వీలుందని పేర్కొంది.

ఇంధన ధరలపై ఆందోళన

- 52 శాతం మంది అసహనం మొబిలిటీ సర్వేలో వెల్లడి

హైదరాబాద్ : దేశంలోని మెజారిటీ మధ్య తరగతి ప్రజలు అధిక ఇంధన ధరలపై ఆందోళన వ్యక్తం చేశారు. పట్టణాలలో కార్ల యజమానులు అసహనం ప్రకటించారు. ఇంధన ధరల పెంపుదల తమపై తీవ్ర ప్రభావం చూపిందని దాదాపు 52 శాతం మంది ప్రజలు ఎంజి మోటార్స్ సర్వేలో పేర్కొన్నారు. ఈ సంస్థ కోసం నీల్సన్ సంస్థ అర్బన్ మొబిలిటీ హ్యాపినెస్ సర్వేను నిర్వహించింది. దేశంలోని అహ్మదాబాద్, బెంగళూరు, పూణె, ముంబయి, ఢిల్లీ ఎన్‌సిఆర్, చెన్నయ్, హైదరాబాద్, కోల్‌కత్తా తదితర ఎనిమిది నగరాల ప్రజలను భాగస్వామ్యం చేసింది. ఈ నగరాలలో ఎక్కువ భాగం వారి రోజువారీ ప్రయాణ సమయంలో అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సవాళ్లను గుర్తించింది. అర్బన్ మొబిలిటీ హ్యాపినెస్ సర్వేకు స్పందించిన వారిలో 18 నుంచి 37 ఏళ్ల వయస్సు ఉన్న పురుషులు, స్త్రీలు ఉండగా, వారి ఇంట్లో కనీసం ఒక కారు ఉంది. రిపోర్ట్ వివరాలు.. సర్వేలో పాల్గొన వారిలో దాదాపు 50 శాతం మంది ప్రతి నెలా ఇంధనం కోసం నెలకు రూ.6,000 కన్నా ఎక్కువ ఖర్చు చేస్తున్నామని తెలిపారు. ఇంధన ధరల పెరుగుదలతో 56 శాతం మంది ప్రజలపై తీవ్ర ప్రభావం చూపుతోందని హైదరాబాద్ వాసులు పేర్కొన్నారు. హైదరాబాద్‌లో సమీక్షకు స్పందించిన వారిలో 62శాతం మంది ట్రాఫిక్ రద్దీతో ప్రయాణ సమయం పెరిగిందని అభిప్రాయపడ్డారు. పలు నగరాల్లో సర్వేకు స్పందించిన వారిలో 74 శాతం మంది తగినంత పార్కింగ్ మౌలిక సదుపాయాలను సాధారణ సమస్యగా ఉందన్నారు. దాదాపు 64 శాతం మంది వ్యక్తులు పార్కింగ్ అందుబాటులో లేకపోవడం వల్ల తమ కార్లను ఉపయోగించకూడదని నిర్ణయించుకున్నామని లేదా పార్కింగ్ లభ్యతకు అనుగుణంగా తమ ప్లాన్‌లను సర్దుబాటు చేసుకోవాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. ఇప్పటికీ పెట్రోల్‌కు ప్రాధాన్యత ఇస్తున్నామని మెజారిటీ ప్రజలు అభిప్రాయపడ్డారు. కార్ల యజమానులు తమ వాహనాల పనితీరు, ఫీచర్లతో పాటు సౌలభ్యం, భద్రత, మొత్తం డ్రైవింగ్ అనుభవానికి కూడా ప్రాధాన్యత ఇస్తారని సర్వే స్పష్టంగా తేటతెల్లం చేసింది.

వంశీ ఉగాది కళా సాహితీ పురస్కారాలు ప్రదానం

ప్రజాశక్తి - కల్చరల్

వంశీ సంస్థ చేపట్టిన ఉగాది కళా సాహితీ పురస్కారాలు ప్రదానం మహాయజ్ఞ తుల్యమని ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కెవి రమణ కొనియాడారు. శ్రీ త్యాగరాయ గానసభ ప్రధాన వేదిక పై వంశీ ఆర్ట్స్ థియేటర్స్ ఇంటర్నేషనల్ నిర్వహణలో వంశీ శుభోదయం శోభకృత్ నామ వత్సర ఉగాది సంబురాలు జరిగాయి. ఈ సందర్భంగా డాక్టర్ రమణ మాట్లాడుతూ పురస్కారాలు అందుకొన్న వారు ఉన్నతులని పేర్కొన్నారు. ఈనాడు సంపాదకులు నాగేశ్వరరావుకు విఖ్యాత జర్నలిస్టు నార్ల వెంకటేశ్వరరావు పురస్కారం బహుకరించారు. ఆయన మాట్లాడుతూ నగరాలలో ఎన్ని ఆకాశ హార్మ్యాలు ఎన్ని శిల విగ్రహాలు, ఎన్ని ఫ్లైఓవర్ లు ఉన్నాయన్నది కాక కళా వేదికలు ఎన్ని అనేది ముఖ్య మని హైదరబాద్ నగరంలో రవీంద్ర భారతి గాన సభలో కళా వికాసానికి దోహదం చేస్తున్నాయాని అన్నారు. సాహితీ వేత్త వోలేటి పర్వతీశం అధ్యక్షత వహించి మాట్లాడుతూ భాషకు సంబంధించి చేసుకొనే ఏకైక పండుగ ఉగాది అన్నారు.ప్రముఖ రచయిత యండమూరి వీరేంద్రనాథ్ ఏర్పాటు చేసిన వుత్తమ కథా రచయితలు ఊహ,సురేంద్ర శీలం, నాగేంద్ర కాశీ, ఉమా మహేష్ లకు పూత స్వర్ణ పతకాలు వీరేంద్రనాథ్ బహుకరించారు. ఆదర్శ దంపతులు పురస్కారాలు తొమ్మిది మందికి, వంశీ శుభోదయం పురస్కరాలు ప్రముఖుల పేరిట15 మందికి అతిధులు బహుకరించారు వేద ఉగాది పురస్కరం ప్రముఖ ప్రవచనకర్త మైలవరపు శ్రీనివాసరావు దంపతులకు డాక్టర్ రమణ బహుకరించారు. దర్శకుడు రేలంగి నరసింహారావు బొల్లినేని కృష్ణయ్య పాల్గొన్న సభకు వంశీ రామ రాజు స్వాగతం పలికారు మైలవారపు శ్రీనివాసరావు పంచాంగ పాఠనం, నాగేశ్వరి గానం, లక్ష్మీ రామరాజు వీణా వాదనం ఆకట్టుకున్నాయి.

బయటపడుతున్న ఇంటి దొంగల బాగోతం

- పేపర్ లీకేజీ కేసులో 12కు చేరిన నిందితుల సంఖ్య
- సిట్ వద్ద ఉద్రిక్తత..పోలీస్ బందోబస్తు



ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

టిఎస్‌పిఎస్‌సి ఇంటి దొంగల బాగోతం బయటపడుతోంది. ప్రశ్నాపత్రం లీకేజ్ కేసులో సిట్ విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. అలాగే, గురువారం సిట్ కార్యాలయం వద్ద ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. అప్రమత్తమైన పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. లీకేజ్ కేసులో తొలుత తొమ్మిది మందిని సిట్ అధికారులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. తాజాగా గ్రూప్-1 రాసి టాప్ మార్కులు సాధించిన రమేష్, షమీమ్, సురేష్‌ను అదుపులోకి తీసుకున్నారు. రమేష్ టిఎస్‌పిఎస్‌సి అవుట్ సోర్సింగ్ ఉద్యోగి కాగా, షమీమ్ శాశ్వత ఉద్యోగి, సురేష్ గతంలో టిఎస్‌పిఎస్‌సి టెక్నికల్ సెక్షన్‌లో అవుట్ సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేశాడు. గ్రూప్1 ప్రిలిమ్స్‌లో షమీమ్‌కు 127మార్కులు రాగా, రమేశ్‌కు 122 వచ్చాయి. ముగ్గురి అరెస్టుతో ఈ కేసులో నిందితుల సంఖ్య 12కు చేరింది. గురువారం మరోసారి లక్ష్మిని విచారించారు. రాబోయే రోజుల్లో మరిన్ని అరెస్టులు పెరిగే అవకాశముంది.

20 మంది వారే..

గ్రూప్ 1 పరీక్షలో 103 మందికి వందకుపైగా మార్కులు వచ్చినట్టు సిట్ గుర్తించింది. అందులో 20 మంది టిఎస్‌పిఎస్‌సిలో వివిధ విభాగాల్లో పని చేస్తున్నారు. దీంతో సిట్ అధికారులు టిఎస్‌పిఎస్‌సిలో పని చేస్తున్న రాజశేఖర్‌రెడ్డి సహ 42 మందికి నోటీసులు చేశారు. ముగ్గురు నిందితులను ఎఫ్ఐఆర్ జాబితాలో చేర్చారు.

నిందితుల కస్టడీ పొడిగింపు

పేపర్ లీకేజీ కేసులో నిందితుల కస్టడీ గురువారంతో ముగియడంతో పోలీసులు నాంపల్లి కోర్టులో హాజరు పరిచారు. ఈ కేసులో మరిన్ని ఆధారాలు సేకరించాల్సి ఉందని సిట్ అధికారులు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. నిందితుల కస్టడీని పొడిగించాలని కోరారు. ఇదిలా ఉండగా, తొమ్మిదిమంది నిందితులకు ఈ నెల 28 వరకు నాంపల్లి కోర్టు రిమాండ్ పొడిగించింది. తాజాగా అరెస్టయిన ముగ్గురికి ఏప్రిల్ ఆరో తేదీ వరకు(14రోజుల) రిమాండ్ విధించింది. వైద్యపరీక్షల అనంతరం నిందితులను చంచల్‌గూడ జైలుకు తరలించారు.

భారీ బందోబస్తు.. కాంగ్రెస్ శ్రేణుల అరెస్ట్

సిట్ కార్యాలయం వద్ద తీవ్ర ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి సిట్ కార్యాలయానికి రావడంతో కాంగ్రెస్ శ్రేణులు పెద్దఎత్తున తరలివచ్చారు. ఈ క్రమంలో లిబర్టీ, హిమాయత్‌నగర్, బషీర్‌బాగ్‌తోపాటు సిట్ కార్యాలయం వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. సిట్ కార్యాలయంలోకి రేవంత్ వెళ్లే సమయంలో కాంగ్రెస్ శ్రేణులు సైతం దూసుకెళ్లే ప్రయత్నం చేశారు. బారికేడ్లను తోసేశారు. ఈ క్రమంలో పోలీసులకు కాంగ్రెస్ నాయకుల మధ్య తోపులాట జరిగింది. దాంతో పలువురిని అరెస్టు చేశారు.

కెటిఆర్‌కు నోటీసులు ఇవ్వాలి: రేవంత్ రెడ్డి

తన ఆరోపణలపై ఆధారాలను సిట్ అధికారులకు అందజేసినట్టు పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి తెలిపారు. తనకు ఇచ్చినట్టే మంత్రి కెటిఆర్‌కు నోటీసులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. హవాలా ద్వారానే ఈ స్కామ్ జరిగిందన్నారు. గ్రూప్1లో ఎన్ఆర్ఐలు సైతం పరీక్ష రాశారని, ఈ స్కామ్‌లో నగదు రూపంలో లావాదేవీలు జరిగాయి కాబట్టి సిబిఐ విచారణకు ఆదేశించాలన్నారు.